ప్రభాత
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 188
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
గురువారం 14-02-2024

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

## 20 లక్షల కోట్లు దాటిన రిలయన్స్




**జయభేరి, ముంబై, ఫిబ్రవరి 14:**

దేశీ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో అరుదైన రికార్డు సొంతం చేసుకుంది. రిలయన్స్ మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్ల మార్కును దాటింది. ఈ రికార్డును సొంతం చేసుకున్న తొలి దేశీయ కంపెనీగా రికార్డు సృష్టించింది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ముఖేష్ అంబానీ కంపెనీ షేర్లు 14 శాతం మేర పుంజుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ స్టాక్ బీఎస్ఈలో ..మిగతాది 2 లో

## రాజస్థాన్ నుంచి సోనియా నామినేషన్



**జయభేరి, జైపూర్, ఫిబ్రవరి 14:**

కాంగ్రెస్ రాజ్యసభ ఎన్నికలకు సిద్ధమైంది. ఇప్పటికే నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఈ జాబితాలో సోనియా గాంధీ కూడా ఉన్నారు. ఆమె తెలంగాణలో లోక్సభకు పోటీ చేస్తారన్న వార్తలు వచ్చినా...ఆమె రాజ్యసభకు పోటీ చేస్తున్నట్టు కాంగ్రెస్ ప్రకటించింది. రాజస్థాన్ నుంచి సోనియా బరిలోకి దిగుతున్నారు. ఆమెతో పాటు బిహార్ నుంచి డాక్టర్ అఖిలేష్ ప్రసాద్ సింగ్, హిమాచల్ ప్రదేశ్ నుంచి శ్రీ అభిషేక్ మను సింఘ్వీ, మహారాష్ట్ర నుంచి చంద్రకాంత్ హండోర్ని అభ్యర్థులుగా ప్రకటించారు. త్వరలోనే తెలంగాణ నుంచి అభ్యర్థులను ప్రకటించే అవకాశాలున్నాయి. సోనియా గాంధీ ఇప్పటికే రాజస్థాన్ నుంచి నామినేషన్ వేశారు. జైపూర్ నుంచి ఆమె నామినేషన్ వేసినట్టు ప్రకటించారు. ఈ సమయంలో సోనియాతో పాటు రాహుల్ ..మిగతాది 2 లో

## కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీల జాబితా

**తెలంగాణ నుంచి మాజీ ఎంపీ రేణుకాచౌదరి, అంజన్ కుమార్ యాదవ్ తనయుడు అనిల్**



**జయభేరి, న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 14:**

కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీలను బుధవారం నాడు ప్రకటించింది. తెలంగాణతో పాటు కర్ణాటక, మధ్యప్రదేశ్ జాబితాను కూడా కాంగ్రెస్ హైకమాండ్ విడుదల చేసింది. తెలంగాణ నుంచి మాజీ ఎంపీ రేణుకాచౌదరి, సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తనయుడు అనిల్ కుమార్ యాదవ్ పేర్లను ఖరారు చేసింది. అలాగే కర్ణాటక నుంచి అజయ్ మాకెన్, సయ్యద్ నాసీర్ హుస్సేన్, జీసీ చంద్రశేఖర్లను నియమించింది. మధ్యప్రదేశ్ నుంచి అశోక్ సింగ్లకు చోటు కల్పించింది. అయితే తెలంగాణ నుంచి రెండు స్థానాలను కూడా రాష్ట్రానికి చెందిన నేతలకు అవకాశం ఇవ్వాలని కేంద్ర కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. రాజ్యసభ సభ్యుల విషయంలో అనూహ్యంగా అనిల్ కుమార్ యాదవ్ పేరు తెరపైకి వచ్చింది. ..మిగతాది 2 లో




# మరోసారి తెలంగాణ సెంటిమెంట్ అస్త్రం

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి14:**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయ కార్యాచరణను కేసీఆర్ ఖరారు చేసుకున్నారు. అది కృష్ణా ప్రాజెక్టుల అంశం. కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగిస్తున్నారని అది తెలంగాణకు తీవ్ర అన్యాయమని ప్రజల్లోకి వెళ్తున్నారు. నల్లగొండలో జరిగిన బహిరంగసభలో కేసీఆర్ తన ఉద్యమం నాటి ప్రసంగాలను గుర్తుకు తెచ్చే ప్రయత్నం చేశారు. కటువైన పదాలు ఉపయోగించారు. తన ప్రాణాన్ని తెలంగాణ ప్రయోజనాల కోసం అడ్డు వేస్తానన్నారు. రాజకీయాల్లో దేనికైనా ఇది ఎలా సాధ్యం అని అనుకోవడానికి అవకాశం లేదు. దేనినైనా సాధ్యం చేస్తేనే రాజకీయంగా విజయం లభిస్తుంది. కేసీఆర్ అలాంటి రాజకీయంలో సిద్ధహస్తులు. అందుకే.. సిద్ధించిన తెలంగాణలో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ అస్త్రాన్ని అందుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

## అసెంబ్లీలో భాషపై రచ్చ

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 14:**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడీ వేడీ వాదనలు సాగాయి. ఇరిగేషన్ పై చర్చ సందర్భంగా సీఎం అభ్యంతర కర భాష వాడుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలు లేవనెత్తగా.. సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం నల్గొండ సభలో మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి అలాంటి భాష వాడొచ్చా అంటూ ప్రశ్నించారు. ఓ సీఎంను పట్టుకుని 'ఏం పీకనీకి పోయారా.?' అని అంటారా అంటూ నిలదీశారు. ఇదేనా తెలంగాణ సంప్రదాయం.. ఇది పద్ధతా.? అని మండిపడ్డారు. 'తెలంగాణ సమాజం పట్ల, రైతుల పట్ల గౌరవం ఉంటే ప్రధాన ప్రతిపక్షం మేడిగడ్డకు వచ్చేది. పదే పదే బీఆరెస్ నేతలు భాష గురించి మాట్లాడుతున్నారు. మాజీ సీఎం నల్లగొండలో మాట్లాడిన భాషపై చర్చిద్దామా?. మేడిగడ్డ కుంగిపోతే.. అందులో నీళ్లు నింపడానికి అవకాశం ఉంటదా?, కడియం శ్రీహరి, హరీష్ లకే పెత్తనం ఇస్తాం.. నీళ్లు నింపి చూపించండి. చర్చకు సిద్ధమైతే మీ సభాపక్ష నేతను అసెంబ్లీకి రమ్మనండి. కాళేశ్వరంపై, నదీ జలాలపై చర్చకు మేం సిద్ధం.' అని స్పష్టం చేశారు.బొక్కబోర్లా పడ్డ బీఆర్ఎస్ కు బుద్ధి రాలేదని..కేసీఆర్ అనే పాము మొన్నటి ఎన్నికల్లోనే



చచ్చిపోయిందని.. చచ్చిన పామును చంపాల్సిన అవసరం ఎవరికి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 'ఇప్పటికే తెలంగాణ ప్రజలు కేసీఆర్ ఫ్యాంట్ ఊడదీశారు. ఇప్పుడు చొక్కా లాగుతారు. మేడిగడ్డ,కాళేశ్వరంపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. మేడిగడ్డలో కూలింది రెండు పిల్లర్లే అయితే.. వాటి మీదైనా మాట్లాడేందుకు కేసీఆర్ సభకు రావాలి. గురువారం సాయంత్రం వరకైనా ..మిగతాది 2 లో

## అసెంబ్లీలో కడియం వర్సెస్ పొన్నం




## మేయర్, కార్పొరేటర్లంతా రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో తేల్చుకోండి..




- ఈ నెల 19వ తేదినా అవిశ్వాస తీర్మానానికి ఏర్పాట్లు..?
- డిప్యూటీ మేయర్ అక్రమాలపై తెలంగాణ సి.యస్ కి మేయర్ వర్గం ఫిర్యాదు..
- నెల రోజులుగా విహారయాత్రల్లోనే పాలకులు..
- బిఆర్ఎస్ నుండి గెలిచి ఈ మధ్య కాంగ్రెస్ కండువా కప్పుకున్న కార్పోరేటర్ నీహారిక మద్దతు ఏ వర్గానికి వుండబోతుంది..?
- అవిశ్వాసం మేము పెడతాం మేడ్చల్ కలెక్టర్ ఆమోదం తెలిపి అందరి పదవులు బర్తరఫ్ చేసి ముందస్తు ఎన్నికలు పెట్టాలని ప్రజల డిమాండ్..
- మాకు పాలకులు వున్న ఒకటే లేకున్న ఒకటే..చేసేదేమి లేదు అక్రమాలు తప్ప అంటూ ప్రజల ఆగ్రహం

## కోటి ఆసుపత్రి సూపర్డెంట్

### అధికార దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలి

**జయభేరి, హైదరాబాద్ ఫిబ్రవరి 14**

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సుల్తాన్ బజార్ కోటి ఆసుపత్రి సూపర్డెంట్ డా. రాజ్యలక్ష్మి చేస్తున్న అధికార దుర్వినియోగం ఆగడాలు సిబ్బంది వేధింపులపై సమగ్ర విచారణ జరిపించాలని గోల్నాక డివిజన్ కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు సయ్యద్ జోహరుద్దీన్ డిమాండ్ చేశారు. తన కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ నిరాహార దీక్ష చేస్తూ నిమ్స్ లో అడ్మిట్ అయినప్పుడు డ్యూటీలో ఉన్న డాక్టర్ రాజలక్ష్మి కెసిఆర్ కు సపోర్ట్ చేస్తూ అతనిని దొంగ చాటుగా తన ఆబ్రాన్ కోర్టు జేబులో తీసుకొచ్చిన ఆహార పానీయాలు సిసి కెమెరాకు అడ్డువ నిలబడి సర్వే చేస్తూ కేసీఆర్ వారి కుటుంబ సభ్యులను మంచిగా




చేసుకొని ఆ సమయంలో కేసీఆర్ తో దిగిన ఫోటో తన వద్ద పెట్టుకొని అదే ఫోటో ప్రగతిభవన్లో ఉన్నదని చెప్పి దానిని ..మిగతాది 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

## మొదటి పేజీ తరువాయి

## తెలంగాణ సెంటిమెంట్ అస్త్రం

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయ కార్యాచరణను కేసీఆర్ ఖరారు చేసుకున్నారు. అది కృష్ణా ప్రాజెక్టుల అంశం. కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగిస్తున్నారని అది తెలంగాణకు తీవ్ర అన్యాయమని ప్రజల్లోకి వెళ్తున్నారు. నల్లగొండలో జరిగిన బహిరంగసభలో కేసీఆర్ తన ఉద్యమం నాటి ప్రసంగాలను గుర్తుకు తెచ్చే ప్రయత్నం చేశారు. కటవైన పదాలు ఉపయోగించారు. తన ప్రాణాన్ని తెలంగాణ ప్రయోజనాల కోసం అడ్డు వేస్తానన్నారు. రాజకీయాల్లో దేనికైనా ఇది ఎలా సాధ్యం అని అనుకోవడానికి అవకాశం లేదు. దేనినైనా సాధ్యం చేస్తేనే రాజకీయంగా విజయం లభిస్తుంది. కేసీఆర్ అలాంటి రాజకీయంలో సిద్ధహస్తులు. అందుకే.. సిద్ధించిన తెలంగాణలో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ అస్త్రాన్ని అందుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. బీఆర్ఎస్ తప్ప ఎవరున్నా తెలంగాణకు అన్యాయమేనని నిరూపించాలనుకుంటున్నారు. కేసీఆర్ అంటే తెలంగాణ ప్రజలకు ఒకే రూపం గుర్తుకు వస్తుంది. అదే నిఖార్సైన తెలంగాణ ఉద్యమ రూపం. తెలంగాణ కొట్లాడిన స్వరూపం కనిపిస్తుంది. అదే ఆయనకు రాజకీయ కవచ కుండలంగా మారింది. కేసీఆర్ నేల విడిచి సాము చేశారో... ఆకాశానికి నిచ్చెనలు వేసే ప్రయత్నం చేశారో కానీ ఆ తెలంగాణకు దూరమయ్యే ప్రయత్నం చేయడంతో ఓటమి మిగిలింది. బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యేకమైన ఓటు బ్యాంక్ లేదు. కులం బలం లేదు. మతం బలం లేదు. ఉన్నదల్లా ప్రాంతీయ సెంటిమెంట్ మాత్రమే . కారణం ఏదైతేనే కేసీఆర్ తన తెలంగాణ సెంటిమెంట్ బలాన్ని వదిలేసుకుని జాతీయ వాద రాజకీయాలు చేయాలనుకున్నారు. అది ఎంత తప్పో ఇప్పుడు తెలిసి వచ్చింది. అసలుకే మోసం వచ్చే పరిస్థితి ఏర్పడటంతో వేగంగా తప్పు దిద్దుకునేందుకు ప్రయత్నిస్తున్నారు దానిలో భాగంగానే కృష్ణా ప్రాజెక్టులు .. కేఆర్ఎంబీకి అప్పగించడంపై ఉద్యమం ప్రారంభమయింది. మొదటి సారిగా నల్లగొండ సభతో ప్రజల ముందుకు వచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు ఇప్పుడు కేసీఆర్కు అత్యంత ముఖ్యం. ఆరేడు పార్లమెంట్ సీట్లు గెల్చుకోకపోతే తర్వాత పార్టీ నేతల్ని..క్యాడర్ ను..అంతిమంగా పార్టీని కాపాడుకోవడం కష్టం. ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా పార్టీని నిర్వీర్యం చేయడానికి రెండు జాతీయ పార్టీలు ప్రయత్నిస్తాయి. ఆ విషయం కేసీఆర్కు తెలియనిదేం కాదు. ఇప్పటికిప్పుడు పార్టీని కాపాడుకోవాలంటే మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ తప్ప మరో ఆయుధం కేసీఆర్ వద్ద లేదు. అందుకే మళ్లీ అందుకోవాలని డిసైడయ్యారు. తాను వదిలేసిన సెంటిమెంట్ అస్త్రం కోసం పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఆఖరి ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణ తెలంగాణలో బీఆర్ఎస్ పూర్తిగా దెబ్బతిన్నది. ప్రస్తుత కృష్ణా ప్రాజెక్టుల వివాదం కూడా పూర్తిగా దక్షిణ తెలంగాణపై ఆధారపడి ఉంది. ఈ క్రమంలో ప్రాజెక్టుల అంశంతో ప్రజల్లో మరోసారి సెంటిమెంట్ రేపి.. పార్టీని బతికించుకోవాలని గట్టి ప్రయత్నం చేస్తున్నారు. తన ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రాజెక్టులు కేంద్రం చేతుల్లోకి వెళ్లిపోయానని.. ఇక తెలంగాణకు ఒక్క చుక్క నీరు రాదని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్తగా ఎలాంటి మార్పులు జరగలేదు. గతంలో పదేళ్ల పాటు బీఆర్ఎస్ హయాంలోనే ఉన్నట్లుగా ఉన్నాయి. ఎన్నికల రోజున ఏపీ ప్రభుత్వం సాగర్ ప్రాజెక్టును ఆక్రమించిన అంశంలో.. చెలరేగిన వివాదంతో మరోసారి అలాంటి పరిస్థితి ఏర్పడకుండా భద్రత ఏర్పాటు చేశారు. ఇరు రాష్ట్రాలకు వాటా ఉన్నా శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులు కేఆర్ఎంబీ పరిధిలో ఉంటాయి తప్ప.. ఇతర ప్రాజెక్టులు ఉండవు. వివాదం లేని ప్రాజెక్టులు కేఆర్ఎంబీ అధీనంలో ఉండవు. కానీ కేఆర్ఎంబీ పేరుతో అంది వచ్చిన అవకాశాన్ని వదులుకునేందుకు కేసీఆర్ సిద్ధంగా లేరు. అందుకే అసెంబ్లీకి వెళ్లకపోయినా.. అక్కడ తన వాదన వినిపించకపోయినా సమస్య లేదని.. ప్రజల ముందే తాను చెప్పాలనుకున్నది చెప్పాలనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అంటే తెలంగాణ నీటి ప్రయోజనాల పేరుతో నల్లగొండలో కేసీఆర్ నిర్వహించిన బహిరంగ సభ పార్లమెంట్ ఎన్నికల ప్రచార భేరీకి ప్రారంభసభ అనుకోవచ్చు. దాన్ని ప్రాజెక్టుల సభగా చేసి..తన పాత అస్త్రం తెలంగాణ సెంటిమెంట్ ను మళ్లీ పొందాలనుకుంటున్నారు. తెలంగాణ అంటే కేసీఆర్.. తనను కాదని వేరే పార్టీని ప్రజలు ఎన్నుకోరన్న నమ్మకంతో .. పార్టీని టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ గా మార్చి జాతీయ రాజకీయాలపై ఎక్కువ దృష్టి పెట్టారు. చివరికి తెలంగాణలో గ్రౌండ్ కోల్పోవడంతో సర్వం కోల్పోయినట్లయింది. ఇప్పుడు మళ్లీ మూలలకు వచ్చి .. తన ఆయుధాన్ని వెదుక్కుంటున్నారు. ఇప్పుడు మళ్లీ కేసీఆర్ చెప్పే మాటల్ని విని ప్రజలు భావోద్వేగానికి గురవుతారా లేదా అన్నదానిపైనే ఆయన రాజకీయ భవితవ్యం ఆధారపడి ఉంది. నిజానికి కేసీఆర్ ఓడిపోయి రెండు నెలలు కూడా కాలేదు. ఈ లోపే తెలంగాణకు ఏదో జరిగిపోతోందని ప్రజల్ని నమ్మించడం అంత తేలిక కాదు. కానీ కేసీఆర్ కు మరో ఆప్షన్ లేదు. అందుకే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలాంటి విషయాల్లో కేసీఆర్ చేసే రాజకీయం ఎవరూ ఊహించని విధంగా ఉంటుంది. కానీ ప్రజలు ఎలా స్పందిస్తారన్నదానిపైనే అసలు విజయం ఆధారపడి ఉంటుంది. నల్లగొండ సభపై ప్రజల అభిప్రాయం ఎలా ఉంటుందో.. దాన్ని బట్టి కేసీఆర్ ప్రయత్నాలు వర్కవుట్ అవుతాయా లేదా అన్నది అంచనా వేసుకోవచ్చు. ఈ విషయంలో బీఆర్ఎస్ నేతలు అంత సంతృప్తిగా ఉన్నట్లుగా కనిపించడం లేదు.

## అసెంబ్లీలో భాషపై రచ్చ


కేసీఆర్ సభకు వస్తే చర్చిద్దాం. అవసరమైతే సాగునీటి ప్రాజెక్టులపైనా శ్వేతపత్రం విడుదల చేస్తాం. ప్రతిపక్ష నాయకుడిని సభకు రమ్మనండి. అవినీతి బయటపడుతుందనే సభకు రాకుండా పారిపోయారు.' అంటూ సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఆయన భాష సరికాదంటూ సీఎం తీరను నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. అయితే, కృష్ణా, గోదావరి జలాలపై మాట్లాడేందుకు బీఆర్ఎస్ కు ఆసక్తి లేదని.. అందుకే సభ నుంచి వెళ్లిపోయారంటూ కాంగ్రెస్ సభ్యులు అన్నారు.అంతకు ముందు కడియం శ్రీహరిపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు రికార్డు నుంచి తొలగించాలని కేటీఆర్ అన్నారు. వాళ్లు 64 మంది ఉన్నారని.. తాము 39 మంది ఉన్నామని అధికార పక్షం అడిగిన వెంటనే మైక్ కట్ చేయడం సరికాదని అన్నారు. కేసీఆర్ పై కోపంతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని ప్రభుత్వాన్ని కోరారు. సభ్యులందరినీ ఒకేలా చూడాలని స్పీకర్ ను ఉద్దేశించి అన్నారు. అటు, కృష్ణా, గోదావరి జలాలపై శ్వేతపత్రంపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని..సీఎం రేవంత్ వాడే భాషపైనే తమకు అభ్యంతరం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. 'రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్ని విషయాలైనా మాట్లాడవచ్చు. సీఎంగా తెలంగాణ ప్రజల ప్రతినిధిగా నిండు సభలో సహనం కోల్పోతే ఎలా.?. సీఎం వాడరాని భాష వాడితే సరికాదు.' అంటూ పేర్కొన్నారు. ఈ క్రమంలో సభలో తీవ్ర గందరగోళం నెలకొని వాదోపవాదనలకు దారి తీసింది.

## కోటి ఆసుపత్రి సూపర్డెంట్

ఆసరాగా చూపి అవినీతికి పాల్పడుతూ సిబ్బందిని బెదిరిస్తూ నాన్న దుర్భచర్ల ఆడుతూ గత ప్రభుత్వ సపోర్టుతో అనేక రకాలుగా ఇష్టానుసారం అక్రమాలకు పల్పడుతున్నాటు ఆరోపించారు.ఆస్పత్రిలో అవినీతి తారస్థాయిలో పెరిగి పర్మినెంట్ ఉద్యోగులను అణచివేస్తూ ప్రైవేటు ఉద్యోగులతో లంచాలు తీసుకుంటున్నారని ఆసుపత్రి సూపర్డెంట్ ఒక నియంతగా ప్రవర్తిస్తుందని ప్రధానంగా లేబర్ రూమ్ ఆపరేషన్ థియేటర్ వద్ద డెలివరీ అయిన పేషెంట్ దగ్గర మగ పిల్లవాడు పుడితే 3000 ఆడపిల్ల పుడితే 2000 కాగా ఓపి రిజిస్ట్రేషన్ వద్ద ఒక చీటీ కొరకు 50 నుండి 100 రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి రోగులు ఆస్పత్రి లోపలికి వెళ్లాలంటే సిగరెట్ గాడుతో నానా ఆవశలు పడుతున్నారని లోపలికి వెళ్లాలంటే 50 నుంచి వంద రూపాయలు సమర్పించాల్సిందే ఈ ఆస్పత్రిలో జరిగే ప్రతి సేవకు ఒక ధరలను ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి దీని కొరకు ప్రత్యేకంగా ఆ సూపర్డెంట్ ఇద్దరు సూపర్వైజర్లను నియమించుకున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరు అవుట్సోర్సింగ్ సెక్యూరిటీ సిబ్బందిని మధ్య మధ్యలో ఉద్యోగం నుంచి తీసివేస్తూ డ్యూటీలో చేర్చుకోవడానికి పది నుండి 20వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. గతంలో జరిగిన ఫార్మసీ అక్రమణలపై విజిలెన్స్ వాళ్ళు ఎంక్వయిరీ జరిపిన ఇప్పటివరకు ఎవరి మీద చర్యలు తీసుకోలేదు, ఒక పురాతన ఆసుపత్రిని కూలగొట్టి దాని స్థానంలో కొత్త ఆసుపత్రిని నియమించారు. కొలగొట్టిన పాత సామాన్లు పాత ఫర్నిచర్సులు కంప్యూటర్స్ సిస్టములు తరలించినట్లు తెలిసింది.కావున నేను ఈ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రాజ్యలక్ష్మి పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది దీనిపై తక్షణమే దీనిపై ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని నిజ నిర్ధారణ కమిటీ వేయాలని డిమాండ్ చేసారు.

# పరీక్షకే..పరీక్ష...

**తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్య దగ్గర నుండి ప్రభుత్వ నియామకాల వరకు అనేకమైన లోపాలు సంభవిస్తున్నాయి.? పాఠశాల విద్యా స్థాయి నుండి యూనివర్సిటీల వరకు లోపాలు కిందిస్థాయి ఉన్నత స్థాయి లోపాలు ఎలా జరుగుతున్నాయి? ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల లీకేజీలను ఎలా అరికట్టాలి అనే విషయాలపై 'జయభేరి' సమగ్ర వివరణలో భాగంగా కౌంటర్ విత్ కదారి శ్రీనివాస్ సమగ్ర విశ్లేషణ...**



**జయభేరి, హైదరాబాద్:**

గత పది ఏళ్లలో తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల స్థాయి నుండి ఉన్నత విద్యా వరకు ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతిదీ పరీక్షలకే పరీక్షగా మారిపోయింది. దీనికి ప్రధాన కారణం లీకేజీల వ్యవహారం. ఈ లీకేజీల వ్యవహారాన్ని ఎలా అరికట్టాలి ఒక మన తెలంగాణ రాష్ట్రంలోనే లీకేజీలు కొనసాగుతున్నాయి వేరే రాష్ట్రాల్లో ఉందా అని మనం పూర్తిగా విశ్లేషణ చేసుకుంటే రాజస్థాన్ జమ్మూ పంజాబ్లలో చాలా లీకేజీలు జరిగిన మాట వాస్తవం. ఒక తెలంగాణలోనే కాదు మన దేశంలోనే ఆయా రాష్ట్రాలలో కూడా ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో అనేక లీకేజీలు పరీక్షల సమయంలో అనేక లీకేజీలు జరిగాయి. కానీ మన మన దేశంలో మన రాష్ట్రంలో ఎక్కువగా యువత నిరుద్యోగ మహమ్మారితో బాధపడుతున్న సమయంలో ఇలాంటి లీకేజీల వ్యవహారం పూర్తిగా యువత భవిష్యత్తుపై దెబ్బ పడుతోంది.

వాస్తవానికి మన రాష్ట్రంలో విద్య వ్యవస్థ 16 నెలల నుండి 22 నెలల వరకు ఒక పరీక్ష జరుగుతుంది. కానీ ఏడు నెలల నుంచి పది నెలల లోపు పరీక్షను కుదించి పెట్టినట్లయితే లీకేజీల బారి నుండి బయటపడవచ్చు అని నిపుణుల అభిప్రాయం. వాస్తవానికి మన దేశంలో యువత ఎక్కువగా ఉన్నది కాబట్టి వికసిత భారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మంచి పని చేస్తున్న దీనిలో 70% వరకు యువత భాగస్వామ్యం తీసుకోవాలి. కేవలం మన రాష్ట్రంలో లీకేజీల వ్యవహారం బాగా నడుస్తుంది అనుకుంటే పొరపాటే 2018లో రాజస్థాన్లో ఎస్ఎస్సి పరీక్షలు ఆర్ఆర్బీ ఇలా కొన్ని పరీక్షల్లో పూర్తిగా లీకేజీల బారిన పడి అక్కడి విద్యావ్యవస్థ దుర్భిక్షమైంది.

అందుకని ఈ పార్లమెంటు సభలలో కేంద్రం ఒక చట్టాన్ని రూపొందించింది లీకేజీల వ్యవహారాన్ని పూర్తిగా రూపుమాపడానికి లీకేజీల వ్యవహారంలో అవకతవకలు ఒక వ్యూహాత్మకత ను జోడించి కేంద్రం మంచి నిర్ణయం తీసుకుంది ఒక చట్టం చేయనుంది అయితే ఈ చట్టం పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశ పెట్టాలి. కేంద్ర పరిధిలో వచ్చేవి రైల్వే బ్యాంకింగ్ కేంద్ర విశ్వవిద్యాలయాలు నీట్ జేఈఈ ఇలాంటి సెంట్రల్ గవర్నమెంట్ చే పని చేసే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో లీకేజీలను అరికట్టడానికి కేంద్రం నియమించే ఈ చట్టం పరిధిలోకి వస్తాయి.

అయితే మన రాష్ట్రంలో లీకేజీలు ఎక్కువ ఎందుకు అని ఒకసారి మనం ఆలోచిస్తే.. తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు నిధులు అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఆయా ప్రభుత్వాల పనితీరు స్వార్థం అక్రమార్చనకు పాల్పడుతూ విద్యావ్యవస్థను పూర్తిగా దెబ్బతీసేలా స్వార్థం కోరలు చాపింది. దీనికి తోడు ప్రతి పరీక్షలు అనేక సంవత్సరాలుగా కేంద్రం గైడ్లెన్స్ తీసుకోవాలని చెబుతున్న అవి బేకరీ చేస్తూ యూపీఎస్సీ మెడికల్ విదేశీ విద్యావ్యవస్థ నీట్ పరీక్షలలో పూర్తిగా లీకేజీల వ్యవహారం రెక్కలు విప్పుతోంది. వాస్తవానికి మన రాష్ట్రంలో టిఎస్పిఎస్ పరీక్షల వ్యవహారం లీకేజీని ఒకసారి మనం విశ్లేషణ చేసుకుంటే కేవలం ఆఫీస్ బాయ్ ద్వారా లీకేజ్ అయింది అని మనం విన్నాం.. అంటే విద్యా వ్యవస్థలోనే కాదు ప్రతి వ్యవస్థలో ఉన్న ముఖ్యంగా విద్య వ్యవస్థ యువత భవిష్యత్తుకు పునాది కాబట్టి ఇలాంటి వ్యవస్థలో ఆఫీస్ బాయ్ కి అంత అవకాశం ఎలా ఉంది అని ఒకసారి ఆలోచించాలి. అంటే విద్యావ్యవస్థలో పనిచేస్తున్న ఆఫీసర్ స్థాయి నుండి అటెండర్ స్థాయి ఆఫీస్ బాయ్ స్థాయి వరకు పూర్తిగా అవినీతిమయం అవుతూ గ్రూప్ వన్ గ్రూప్ టు పరీక్షల లీకేజీకి టీఎస్పీఎస్సీ పై ఒత్తిడి పడి డబ్బులకు ఆశపడి పేపర్లను లీకేజ్ చేసిన ఉదంతం తెలంగాణ రాష్ట్రంలో జరిగింది. అసలు పరీక్షల ఉద్దేశం ఏంటి? అని మనం ఒక్కసారి ఆలోచిస్తే విద్యార్థుల్లో నిగూఢంగా దాగిన ప్రతిభను వెలికి తీయడమే పరీక్ష. నిజానికి ఈ పరీక్షకి పరీక్ష పెట్టే విధంగా కాలగమనంలో పరీక్ష విధివిధానం పూర్తిగా దారి తప్పుతోంది ఎందుకంటే సులువుగా డబ్బు అక్రమ సంపాదన సంపాదించాలి తొందరగా సెటిల్ అయిపోవాలి విలాసాలకు విందులకు అలవాటు పడిపోయే ఈ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగం పొందుకోవాలి అనే ఒక కలను సాకారం చేసుకోవడానికి ఎంతటి క్రైమ్ కైనా తెగించే అవకాశం ఈజీగా దొరుకుతున్నందున లీకేజీల వ్యవహారం రోజురోజుకు పెరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగం ఎలాగైనా సంపాదించుకోవాలనే కళ సహకారం చేసుకోవాలంటే ఖచ్చితంగా అవినీతికి పాల్పడాల్సిందే.. 53 పోస్టులకు ఐదు లక్షల మంది పోటీ చేసుకునే ఈ సమాజంలో లీకేజీల ద్వారా ఈజీగా ప్రభుత్వ కొలువును కొట్టడానికి అవకాశం ఉన్నందున ఆయా విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారిని సంప్రదింపులు చేసి చాటుగా లీకేజీల వ్యవహారాన్ని అందరూ కలిసి చేస్తున్నారు. దీని ద్వారా రాజ్యాంగం మన కల్పించిన అటానమస్ పవర్ను దుర్వినియోగం చేస్తున్నారు. ఇక పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత తీరు చూస్తే చాలా బాధాకరంగా అనిపిస్తుంది. ఎందుకంటే టీఎస్పీఎస్సీ పతనం తరువాత నిరుద్యోగ యువత ప్రభుత్వ కొలువుల మీద నమ్మకం పోగొట్టుకుంది. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దుకుంటూ టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసే దిశగా అడుగులు వేస్తున్న అది కార్యాచరణ దాల్చి గ్రూప్ వన్ గ్రూప్ టు నియామకాలు సజావుగా సాగితే యువతకు మంచి అవకాశాలు దొరికినట్లే అవుతుంది. కేంద్రం తీసుకొచ్చిన విద్యావ్యవస్థలో చట్టం ప్రకారం చాలా మార్పులు చేసినప్పటికీ అవి కేంద్ర పరిధిలో నడిచే యుపిఎస్సి ఆర్ఆర్బీ ఎన్టిఏ ఇలా పోటీ పరీక్షలు కేంద్రానికి సంబంధించినవి అయితే ఆ చట్టం దానికే పనికి వస్తుంది. కానీ కేంద్రం చెబుతున్న మాట ఏంటంటే ఇవి ఈ చట్టాల్ని రాష్ట్రాలు కూడా తమకు అనుగుణంగా మలుచుకోవాలి అని సూచన చేస్తోంది. పోటీ పరీక్షల్లో సాధారణంగా జరిగే తప్పులు ట్యాంపరింగ్ క్యూస్షన్ పేపర్ ని దొంగలించడం జవాబు పత్రాన్ని యూస్ చేస్తుండడం కంప్యూటర్ ఫేక్ ఐడి లు ఫేక్ వెబ్సైట్లు ఫేక్ హాల్ టికెట్లు టెక్నాలజీని మిస్ యూస్ చేయడం ఆర్గనైజ్ చేయడం ఇలా అనేక రకాలుగా లీకేజీలనేవి జరుగుతూ ఉంటాయి. ఇక ప్రభుత్వం అన్ని రకాలుగా పోటీ పరీక్షలకు రక్షణ కోసం అనేక రకాలుగా మద్దతు ఇస్తున్న ముఖ్యంగా పోటీ పరీక్షలు నిర్వహించే సెంటర్స్ పోలీస్ ప్రొడక్షన్ ను ఎక్కువగా పెట్టాలి ఇలా పెట్టిన సమాజంలో ఉన్న బలహీనతల వల్ల అపాయింట్ చేసిన ఉన్నత ఉద్యోగుల మీదనే నమ్మకం లేకుండా పోతున్న ఈ తరుణంలో చిత్తశుద్ధి నీతి నిజాయితీ వీటి మీద నమ్మకం లేకుండా పోతుంది. అందుకనే పోటీ పరీక్షలు నిర్వహించే సెంటర్స్ అపాయింట్ చేసిన ఉద్యోగులపై ఇంటలిజెన్స్ రక్షణ వ్యవస్థ బలోపేతం చేసే విధంగా ఉండాలి. చట్టాలు సంస్కరణలు ఎన్ని చేసినా ముఖ్యంగా ప్రజల్లో బలహీనతలు మార్పు రావాలి ఇది జరగకపోతే ఎన్ని చట్టాలు చేసినా ఎన్ని నియమ నిబంధనలు పెట్టిన పెద్దగా ఉపయోగం ఉండదు. వరకట్నం నిషేధం జల్లికట్టు ఇలాంటివి సుప్రీంకోర్టు నిషేధించిన అవి ప్రజల బలహీనతలుగా మారిపోయి చట్టం చట్టం మాదిరిగానే మిగిలిపోయింది తప్ప మార్పు ఏమి కనిపించలేదు. కాబట్టి సమాజంలోని ప్రతి యువత బాధ్యతగా ప్రవర్తించాలి అయ్యా ఉన్నత పోస్టుల్లో ఉన్న విద్యాశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు బాధ్యతగా నిబద్ధతతో వ్యవహరించాలి. అలా చేయకపోతే లీకేజీల పర్వం కొనసాగుతుంది పరీక్షలకే పరీక్ష అనే నామకరణం చేయాల్సి ఉంటుంది....



**...కదారి శ్రీనివాస్**
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత

## కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీల జాబితా

యువతను ఆకట్టుకునే విషయంలో అనిల్కు కాంగ్రెస్ అధిష్ఠానం అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది.

**కాంగ్రెస్ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపిన అనిల్ కుమార్ యాదవ్**

తెలంగాణ కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడిగా తనను ప్రకటించడంతో.. ఆ పార్టీ అధిష్ఠానానికి అనిల్ కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. తన లాంటి యువకుడికి అధిష్ఠానం రాజ్యసభ అవకాశం ఇవ్వడం అనందంగా ఉందన్నారు. కష్టపడే వారికి కాంగ్రెస్లో పదవులు దక్కుతాయనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు. తనకు పదవి ఇవ్వడం యూత్ కాంగ్రెస్ కార్యకర్తల కృషి అని తెలిపారు.వెంకట్కి ఎమ్మెల్సీ, తనకు రాజ్యసభ ఇవ్వడంతో కాంగ్రెస్ యువకులకు ఇస్తున్న ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చని అన్నారు. రాజ్యసభ అవకాశం ఇస్తారని తన జీవితంలో ఊహించలేదని చెప్పారు. కొత్త రక్తాన్ని రాజకీయాల్లోకి తేవడమే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ లక్ష్యమని అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు.

## రాజస్థాన్ నుంచి సోనియా..

గాంధీ, ప్రియాంక గాంధీ ఉన్నారు. 1998 నుంచి 2022 వరకూ సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాధ్యతలు చేపట్టారు. ఐదు సార్లు లోక్సభ ఎంపీగా గెలిచారు. ఫిబ్రవరి 27వ తేదీన మొత్తం 56 సీట్లకు రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్తో మన్మోహన్ సింగ్, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా రాజ్యసభ సభ్యత్వ గడువు ముగిసిపోనుంది. వీరితో పాటు మరో 9 మంది కేంద్రమంత్రుల సభ్యత్వమూ ముగిసిపోతుంది. వీళ్లలో అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్, భూపేంద్ర యాదవ్, మన్సుఖ్ మాండవీయ ఉన్నారు. ఫిబ్రవరి 8వ తేదీనే నామినేషన్ ప్రక్రియ మొదలైంది. ఫిబ్రవరి 15వ తేదీతో నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసిపోతుంది. నామినేషన్ల ఉపసంహారణకు ఫిబ్రవరి 20 ఆఖరు తేదీ. ఫిబ్రవరి 27వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఈ ఓటింగ్ కొనసాగుతుంది.

## 20 లక్షల కోట్లు దాటిన రిలయన్స్

రూ. 2,957 వద్ద సరికొత్త రికార్డును తాకింది. దీంతో ఫిబ్రవరి 13న ఇంట్రాడేలో రిలయన్స్ మార్కెట్ విలువ 1.8 శాతం పెరిగింది.2005 ఆగస్టులో రిలయన్స్ మార్కెట్ విలువ రూ. 1 లక్ష కోట్లకు చేరుకుంది. ఏప్రిల్ 2007లో రూ. 2 లక్షల కోట్లకు, సెప్టెంబర్ 2007లో రూ. 3 లక్షల కోట్లకు, అక్టోబర్ 2007లో రూ. 4 లక్షల కోట్లకు చేరుకుంది. జూలై 2017లో రూ. 5 లక్షల కోట్లకు చేరుకోవడానికి రిలయన్స్ కంపెనీకి 12 ఏళ్లు పట్టింది. నవంబర్ 2019లో కంపెనీ మార్కెట్ విలువ రూ. 10 లక్షల కోట్లకు, సెప్టెంబర్ 2021లో రూ. 15 లక్షల కోట్లకు చేరుకుంది. ఇక జనవరి 2024లో రిలయన్స్ ఇండస్ట్రీ లిమిటెడ్ స్టాక్ విలువ 10.4 శాతం నుంచి పైపైకి పెరగడం ప్రారంభించింది. ఈ ఏడాది జనవరి 29 నాటికి కంపెనీ మార్కెట్ విలువ రూ.19 లక్షల కోట్లకు చేరుకుంది. ఫిబ్రవరిలో దాదాపు 4 శాతం పెరిగింది. కేవలం 600 రోజుల్లో రూ.5 లక్షల కోట్లు విలువ కూడదీసుకుంది. ఈ క్రమంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు సోమవారం రూ.2,904 వద్ద ముగిసింది.ట్రేడింగ్లో 11.16 గంటలకు 1.8 శాతం మేర లాభంతో రూ.2,953 వద్ద ట్రేడయ్యింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్లు దాటింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో 1.26 శాతం లాభంతో రూ.2941 వద్ద ట్రేడ్ అయ్యింది. మధ్యాహ్నం 2.19 గంటలకు ఈ షేరు గత ముగింపుతో పోలిస్తే 0.76 శాతం మేర పెరిగి రూ.2,925 వద్ద ట్రేడయ్యింది. దీంతో ఈ రోజు రిలయన్స్కు బాగా కలిసొచ్చినట్లైంది. ఇక మార్కెట్ విలువ పరంగా చూస్తే రూ.15 లక్షల కోట్లతో టీసీఎస్ రెండో స్థానంలో ఉండగా, హెచ్డీఎఫ్సీ రూ.10.5 లక్షల కోట్లు, ఐసీఐసీఐ బ్యాంక్ రూ.7 లక్షల కోట్లు, ఇన్ఫీ రూ.7 లక్షల కోట్ల మార్కెట్ విలువతో అత్యధిక విలువ కంపెనీలుగా ప్రస్తుతం కొనసాగుతున్నాయి.

## వార్షికోత్సవానికి పెద్దమ్మ ఆలయం ముస్తాబు

**జయభేరి, హైదరాబాద్:**

పెద్దమ్మ తల్లి 30వ వార్షికోత్సవ వేడుకలకు అమ్మవారి ఆలయం ముస్తాబవుతున్నది. మాఘమాసంలో వచ్చే రథసప్తమి రోజు అమ్మవారి రథోత్సవ వేడుకలు ప్రత్యేకంగా నిర్వహిస్తారు. అమ్మవారి విగ్రహం అదే రోజున ప్రతిష్ఠాపన జరిగింది. దీంతో ప్రతిఏటా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రథంపై వీధుల్లో ఊరేగిస్తారు. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడతారు. బుధవారం ఉదయం 3 గంటలకు పెద్దమ్మ తల్లికి అభిషేకం నిర్వహిస్తారు. గురువారం మండల పూజలు, వేదపారాయణం, శుక్రవారం రథోత్సవం, శనివారం అమ్మవారి ఉత్సవ మూర్తికి పుష్కరిణిలో స్నానంతో వార్షికోత్సవాలు ముగుస్తాయి. హంపీ పీఠాధిపతులు విద్యారణ్యస్వామి చేతుల మీదుగా విమాన శిఖర కుంభాభిషేకం నిర్వహిస్తారు. కొంగు బంగారమై భక్తులకు వరాలిచ్చే తల్లిగా పేరుపొందిన పెద్దమ్మ తల్లిని దర్శించుకునేందుకు భక్తులు పోటీ పడతారు. ఆలయం పేరువినగానే ముందుగా గుర్తుకొచ్చేది కాంగ్రెస్ మాజీ సీఎల్పీ లీడర్ దివంగత పీజేఆర్. చిన్నగా ఉన్న పెద్దమ్మ ఆలయాన్ని విస్తరించి అభివృద్ధి చేశారు. ఇప్పుడు నిత్యం వేలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. మంగళవారం, శుక్రవారం, ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు.

# నిరుద్యోగ యువతీ యువకులు తాము ఎంచుకున్న రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**జయభేరి, మేడిపల్లి :**
తెలంగాణ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెట్విన్ సెంటర్ లో వివిధ వృత్తి, విద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలు, వ్రాయు విధానాన్ని సెట్విన్ ఇంచార్జ్ వనజ పరిశీలించారు. సెట్విన్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్, బ్యూటిషియన్, ఫ్యాషన్ డిసైనింగ్, ఏసీ, ఫ్రిడ్జ్, మొబైల్ రిపేరింగ్, మగ్గం వర్క్స్, జ్యుట్, పేపర్ బ్యాగ్ మొదలైన కోర్సులలో శిక్షణ పొందిన నగరంలోని వివిధ కేంద్రాలలో





శిక్షణ పొందిన సుమారు 250 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఇక్కడ సెంటర్ లో పరీక్షలు రాస్తున్నారని వనజ తెలిపారు. 3 రోజుల పాటు జరిగే ఈ పరీక్షల నిర్వహణకు విద్యార్థులకు అవసమైన మౌళిక వసతులు కల్పించామని, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. వచ్చే వారం నుండి కొత్త బ్యాచ్ లకు శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని నగరంలోని నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు ఆసక్తి కలిగిన వారు వృత్తివిద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొంది తాము ఎంచుకున్న రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.



## బాధ్యతలు చేపట్టిన పలువురు అధికారులు

**జయభేరి, టేకులపల్లి :**
రాష్ట్రవ్యాప్తంగా బదిలీల ప్రక్రియలో భాగంగా టేకులపల్లి మండలంలో పోలీస్ అధికారులను, మండల ప్రభుత్వ అధికారులను బదిలీ చేయడంతో, నూతన అధికారులు పదవి బాధ్యతలు చేపట్టి విధుల్లో బుధవారం చేరారు. టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ తాటిపాముల సురేష్ గా బాధ్యతలు చేపట్టారు. ఇల్లందు పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చిన షేక్ సైదా రవూఫ్ టేకులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. అశ్వరావుపేట లో పనిచేసిన పి శ్రీకాంత్ బోడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండలంలో తహసిల్దార్ గా పనిచేసిన ఎన్ నాగభవాని టేకులపల్లి మండల తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా జి రవీందర్రావు బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజలు తమ కార్యాలయంలో ఏ పని ఉన్న స్వయంగా వచ్చి కలవచ్చునని తెలిపారు.

## కలెక్టర్ ను కలిసిన ఎంపీడీవో



**జయభేరి, ఇల్లందు /కొత్తగూడెం :**
ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా ఇల్లందు ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన దన్ సింగ్, జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి, పలు అంశాలపై చర్చించారు.

## నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు



**జయభేరి, ఇల్లందు రూరల్ :**
ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా ఇల్లందు బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంపీడీవో ధన్ సింగ్ ను ఎం పి ఓ చిరంజీవి,మండల కార్యదర్శులు కలిసి పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు ,సుస్మిత,లిధియ, లక్ష్మణ్, అవినాష్, రాధిక, మల్లేష్,బాబు, మౌనిక,కిరణ్, రజియా, యాకారాజు, చంద్రశేఖర్, ప్రదీప్ పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఓ ని బదిలీ చేయాలి

**బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్**



**జయభేరి, ఇల్లందు, కొత్తగూడెం :**
కొత్తగూడెం ఏరియాలో దీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రమణారెడ్డిని వెంటనే బదిలీ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి సింగరేణి కాలరీస్ ప్రధాన కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆస్తుల పరిరక్షణలో ఉత్పత్తి విభాగంలో పనిచేసే అధికారులను నియమించరాదనే నిబంధనలు ఉన్నప్పటికి యూనిఫామ్ లేని అధికారులను నియమించడం సరైంది కాదన్నారు.ఏరియా సెక్యూరిటి అధికారిగా కొనసాగుతున్న రమణారెడ్డి కాలపరిమితి అయిపోయిన వెంటనే బదిలీ చేయకపోవడం వల్ల ఇష్టారీతిన వ్యవహరిస్తున్నరనే ఆరోపణలున్నాయని అన్నారు.ఇదే విషయమై సెక్యూరిటి జీఏం,ఏరియా జీఏం లకు లిఖితపూర్వకంగా పిర్యాదులు చేసిన నేటికీ చర్యలు తీసుకోకపోవడం లోని ఆంతర్యమేంటని ప్రశ్నించారు.తక్షణమే సింగరేణి యాజమాన్యం స్పందించి సెక్యూరిటి అధికారిని బదిలీ చేయాలని లేనియెడల ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ నాగుల రవికుమార్,తాటిపాముల హరిక్రిష్ణ,సందెల సందీప్,జంగం జశ్వంత్,మాలోత్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్, కార్పొరేటర్లంతా రాజీనామా చేసి

# ప్రజాక్షేత్రంలో తేల్చుకోండి..

**- జవహర్ నగర్ ప్రజల సవాల్**




- ఈ నెల 19వ తేదినా అవిశ్వాస తీర్మానానికి ఏర్పాట్లు..?
- అవిశ్వాసమంటూ ఆటాలాడుతున్న ఒకే బి.ఆర్.ఎస్ గూటి రెండు వర్గాల కార్పొరేటర్లు..
- డిప్యూటీ మేయర్ అక్రమాలపై తెలంగాణ సి.యస్ కి మేయర్ వర్గం ఫిర్యాదు.. ఇన్ని రోజులు ఏం చేశారంటూ ప్రజల సెటైర్లు..
- రెండు వర్గాల పాకులాటంతా మేయర్ పీఠం కోసమే..
- నెల రోజులుగా విహారయాత్రల్లోనే పాలకులు..
- బిఆర్ఎస్ నుండి గెలిచి ఈ మధ్య కాంగ్రెస్ కండువా కప్పుకున్న కార్పొరేటర్ నీహారిక మద్దతు ఏ వర్గానికి వుండబోతుంది..?
- పార్టీ మారిన నిహారికపై BRS గూటి మేయర్ కావ్య ఇన్ని రోజులు ఎలాంటి చర్యలు తీసుకోలేరెందుకు..?
- అవిశ్వాసం మేము పెడతాం మేడ్చల్ కలెక్టర్ ఆమోదం తెలిపి అందరి పదవులు బర్తరఫ్ చేసి ముందస్తు ఎన్నికలు పెట్టాలని ప్రజల డిమాండ్..
- మాకు పాలకులు వున్న ఒకటే లేకున్న ఒకటే..చేసేదేమి లేదు అక్రమాలు తప్ప అంటూ ప్రజల ఆగ్రహం.

**జయభేరి, మేడ్చల్ :**
భూముల కబ్జాలు, పేదలు ఇండ్లు కడితే పైసలు వసూలు చేయడం.. ట్యాక్సుల పేరుతో కమీషన్లు దండుకోవడం, అక్రమ వెంచర్లు చేయడం లేదా ప్లాట్లు దండుకోవడం తప్పా చేసిందేమి లేదంటూ పలువురు కార్పోరేటర్లపై ఆగ్రహంతో ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు..

మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మేకల కావ్యపై.. డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ తో పాటు పలువురు కార్పోరేటర్లు అవిశ్వాస తీర్మానానికై అర్జీ పెట్టారు. ఇలా మేయర్ వర్గం, డిప్యూటీ మేయర్ వర్గంగా చీలిపోయిన కార్పోరేటర్లు జవహర్ నగర్ ప్రజలకు శాపంగా మారారు.

గతంలో కూడ మేయర్ కావ్య పై అవిశ్వాసం మంటూ హంగామా చేసిన కార్పోరేటర్లకు ఏమిచ్చారో.. ఏమి చెప్పారో తెలియదు కాని ఏమి ఎరుగనట్లు అందరు సైలెంట్ ఐపోయారు. మళ్ళీ ఇప్పుడు కొత్తగా మేయర్ పై అవిశ్వాసం అంటూ జవహర్ నగర్ పాలనలో అలజడి సృష్టిస్తూ మేయర్ వర్గం ఒక దిక్కు.. డిప్యూటీ మేయర్ వర్గం మరో దిక్కున రాష్ట్రం దాటిపోయి నెల రోజులుగా రహస్య యాత్రలు చేస్తున్నారు.. కొందరైతే మధ్యం బాటిల్లతో ఎంజాయ్ చేస్తూ ఫోటోలకు ఫోజులిస్తూన్నారు.. దీని తాలూకు ఫోటోలు సోషల్ మీడియాలో లీకై వైరల్ అవడం, దీనికితోడు కిడ్నాపుల డ్రామాలతో టెన్షన్ వాతావరణం సృష్టించడం వల్ల ప్రజల నుండి నెటిజన్ల నుండి తీవ్రంగా విమర్శల దుమారం రేగింది..

**ఇదిలా వుండగా బి.ఆర్.ఎస్ నుండి గెలిచి ఈ మధ్య అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ కండువా కప్పుకున్న కార్పోరేటర్ నీహారిక మద్దతు ఏ వర్గానికి వుండబోతుంది..? BRS పార్టీ గుర్తుతో గెలిచిన నిహారిక కాంగ్రెస్ లోకి వెల్లినందుకు BRS గూటి మేయర్ కావ్య ఇన్ని రోజులు ఎలాంటి చర్యలు తీసుకోలేరెందుకు..? ఏమైన చీకటి ఒప్పందాలు వున్నాయ అంటు గుసగుసలు గుప్పుమంటున్నాయి.**

దీంతో మేయర్ కావ్య తన వర్గం కార్పోరేటర్లతో యాత్రల నుండి తేరుకుని తిరిగి జవహర్ నగర్ కి చేరుకుని రోడ్లపై జనాలకి అందుబాటులోకి వచ్చారు.

ఇక డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ తన వర్గానికి చెందిన 18 మంది కార్పోరేటర్లతో కలిసి ఈ నెల 19వ తేదీన జరగబోయే "అవిశ్వాస తీర్మానం" కోసం ఎదురు చూస్తూ విహారయాత్రల్లో తేలుతూనే వున్నారు. తమ రాజకీయ స్వలాభాల కోసం అవిశ్వాసలు పెట్టి పాలన మరిచి నెల రోజులుగా ప్రజలకు అందుబాటులో లేకుండా కంటికి కనపడనంతా యాత్రల్లో మునిగి ఎంజాయ్ చేస్తార..? అంటూ పాలక వర్గంపై తీవ్రంగా మండిపడుతున్నారు జవహర్ నగర్ ప్రజలు. అందరిపై అవిశ్వాసం మేము పెడతాం.. మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆమోదం తెలపాలని.. జవహర్ నగర్ లో పాలక వర్గం వున్న ఒకటే లేకున్న ఒకటే..చేసిందేమి లేదు అక్రమాలు తప్ప అంటూ ప్రజల విమర్శిస్తున్నారు.

వీరిలో కొందరు కార్పోరేటర్లు అయితే వీల్లకేదో తమ వార్డు పరిధికి వచ్చే బస్తీలను, భూములను రాసిచ్చినట్టు అధికారాన్ని అడ్డుపెట్టుకుని దౌర్జన్యంగా భూముల కబ్జాలు, పేదలు ఇండ్లు కడితే పైసలు వసూలు చేయడం.. ఇవ్వకుంటే కూల్చిపియ్యడం, ట్యాక్సుల పేరుతోకమీషన్లు దండుకోవడం, అక్రమ వెంచర్లు చేయడం లేదా అందులో ప్లాట్లు దండుకోవడం తప్పా చేసేదేమి లేదంటూ ఆగ్రహంతో ప్రశ్నల వర్షం కురిపిస్తూన్నారు.. మీపై మీరు అవిశ్వాసాలు కాదు నిజాయితీ వుంటే మేయర్ తో పాటు పాలక వర్గం మొత్తం రాజీనామాలు చేసి "ప్రజాక్షేత్రంలో" తేల్చుకుని ప్రజల విశ్వాసాన్ని గెల్చుకోవాలని జవహర్ నగర్ పాలక వర్గానికి స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు సవాల్ విసిరి డిమాండ్ చేస్తున్నారు.

## పట్టణ బంద్ ను జయప్రదం చేయండి

**జయభేరి, ఇల్లందు :**
కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న గ్రామీణ బంధు, కార్మిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బంధు సమ్మెలో బీజేపీ , బీ ఎం ఎస్ మినహా అన్ని రాజకీయ పార్టీలు, అన్ని కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా కార్మికులు కర్షకులు ప్రజలకు మద్దతుగా 16న సంపూర్ణంగా ఇల్లందు పట్టణ బందు లో పాల్గొని సహకరించాలని వ్యాపార వ్యాణిజ్య, విద్య, వైద్య సంస్థలకు సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేసింది. ఈ బంద్ కార్యక్రమంలో సిపిఎం అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని సంపూర్ణంగా బంద్ ను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఏలూరి భవన్ లో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశం లో తెలిపింది. సిపిఎం మండల కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ.. కార్మిక కర్షక సమ్మె బంద్ లో పార్టీ శ్రేణులు ప్రత్యక్షంగా పాల్గొనాలని ఆయన కోరారు. ఢిల్లీ లో రైతులపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం జరిపిన దమన కాండ ను మండల కమిటీ తీవ్రంగా ఖండించింది.ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్, మన్యం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి కి మాతృ వియోగం

**శాంతమ్మ కు ఘనంగా నివాళులు అర్పించిన ప్రముఖులు**



**జయభేరి, ఇల్లెందు :**
సీనియర్ జర్నలిస్ట్, విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ తుమ్మలపల్లి ప్రసాద్ తల్లి తుమ్మలపల్లి శాంతమ్మ (85) వృద్ధాప్యం తో బుధవారం స్వగ్రామం కారేపల్లి మండలం మాధారం గ్రామంలోని వారి స్వగృహంలో మరణించారు. మరణ వార్త తెలిసి బంధు మిత్రులతో పాటు అనేక మంది ప్రముఖులు శాంతమ్మ కు నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, చంద్ర అరుణ, గోకినపల్లి వెంకటేశ్వరరావు, ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు పోటు కళావతి, హైదరాబాద్ శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ కె ఎస్ వి సుధాకర్, ఇల్లెందు ప్రైవేటు విద్యా సంస్థలు కరస్పాండెంట్స్ డాక్టర్ సుధాకర్, నామా సుధాకర్, లాయర్ సుంకరబోయిన సత్యనారాయణ, అర్వపల్లి రాధాకృష్ణ, యాదగిరి రాంబాబు, దండా రాంచందర్, ఒంగూరి శ్రీనివాస్, ఇల్లెందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## 16వ తేదీన ఈ నెల దేశవ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయండి



**జయభేరి, టేకులపల్లి:**
ఈ నెల 16 న దేశవ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయాలని వై. ఇందిరా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ఏఐటీయూసీ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షురాలు. దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేస్తూ మాత శిశు సంక్షేమ శాఖకు కేంద్ర బడ్జెట్లో నిధులు పెంచాలని అంగన్వాడీ రంగంలో ప్రైవేటీకరణ ఆపాలని. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తదితర డిమాండ్లు చేస్తూ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి సంధ్యారాణి ,వై పద్మ , టి వరమ్మ , ఎం నాగమణి , ఎన్ విజయలక్ష్మి , సునీత , పద్మ, బిచ్చలి ,చాంది ,తదితరులు పాల్గొన్నారు.

## టోకెన్ సమ్మెలో ఉద్యోగులు పాల్గొనకుండా చూడాలి

**జాతీయ సంఘాల ప్రతినిధులను కోరిన జి.యం**

**జయభేరి, టేకులపల్లి :**
జి.యం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ మాట్లాడుతూ.. ఈ నెల 16వ తేదిన తలపెట్టిన దేశవ్యాప్త టోకెన్ సమ్మెలో ఏఒక్క ఉద్యోగి పాల్గొనకుండా చూడాలని జాతీయ సంఘాల ప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధి విధానాలకు వ్యతిరేకంగా ఈ టోకెన్ సమ్మె నిర్వహించబడుతుందని, సింగరేణి సంస్థకు ఎటువంటి సంబంధం లేదని, జాతీయస్థాయికి సంబంధించిన విధి విధనాలపై సింగరేణి సంస్థ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, ఈ కీలక సమయంలో సమ్మె పిలుపుతో బొగ్గు ఉత్పత్తి, రవాణా, లక్ష్యాలపై ప్రభావం పడుతుందని, కావున జాతీయ కార్మిక సంఘాలు ఉద్యోగులు అందరూ ఈ సమ్మెకు దూరంగా ఉండేలా చూడాలని, సంస్థ నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి సహకరించాలని కోరారు.

# అసెంబ్లీలో కడియం వర్సెస్ పొన్నం

### ఆరు గ్యారంటీల కోసం పట్టు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 14:**

తెలంగాణలో అసెంబ్లీసమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. తొలి సమావేశంలోనే అధికార, ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు విమర్శన బాణాలు సంధించుకోగా... బడ్జెట్ సమావేశాల్లో మరింత వాడీగా దాడులు సాగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ఇరుపక్షాలు దూకుడు పెంచాయి.అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో నెగ్గిన కాంగ్రెస్ వాటి అమలుపై కనీసం దృష్టి సారించలేదని బీఆర్ఎస్ విమర్శించింది. బడ్జెట్ పై చర్చ సందర్భంగా మాజీ మంత్రి కడియం శ్రీహరి ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వానికి ప్రశ్నలు సంధించారు. ఆరు గ్యారెంటీలతోపాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లు అమలు చేయాలంటే లక్షా 36వేల కోట్లు కావాలని....కానీ కాంగ్రెస్ అందులో సగం కూడా బడ్జెట్ లో కేటాయించలేదని మండిపడ్డారు. కేవలం 53వేల కోట్లు మాత్రమే కేటాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని దుయ్యబట్టారు. శ్రీహరి వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబుకౌంటర్ ఇచ్చారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి పట్టుమని రెండు నెలలు కూడా కాలేదని....అప్పుడే ఎదురుదాడులు, ఉద్యమాలు ప్రారంభిస్తే ఎలా అంటూ చురకలు వేశారు. ఇచ్చిన హామీలపై వెనక్కి తగ్గే ప్రసక్తేలేదన్న శ్రీధర్ బాబు...పథకాలు అమలు చేసేందుక క్షేత్రస్థాయిలో కసరత్తు జరుగుతోందన్నారు. ఇప్పటికే రెండు హామీలు దిగ్విజయంగా అమలు చేశామని గుర్తుచేశారు, మరో రెండు హామీలు త్వరలోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. కనీసం వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించిందని కడియం శ్రీహరి విమర్శించారు. బడ్జెట్ పై చర్చ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పదేపదే ఇందిరమ్మ రాజ్యం తెస్తామని గొప్పలు చెబుతున్నారని... ఇందిరమ్మ రాజ్యం అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఎమర్జెన్సీనే అన్నారు. వెంటనే దీన్ని మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు అడ్డుకున్నారు. స్వాతంత్ర్యం ఏర్పడినప్పుడు కనీసం భారత్ లో సూది తయారు చేసే పరిశ్రమలు కూడా లేవని....కానీ నేడు విమానాలు, రాకెట్లు తయారు చేసుకోగలిగే స్థితికి చేరామంటే కాంగ్రెస్ పుణ్యమేనని మండిపడ్డారు. బడ్జెట్ పై చర్చ సందర్భంగా కేవలం తెలంగాణ బడ్జెట్ పైనే మాట్లాడాలని...అంతేకానీ దేశ రాజకీయాలు, గడిచిపోయిన కాలం గురించి ఎందుకు ప్రస్తావిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ చర్చ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ... బడ్జెట్ లెక్కల్లో మాత్రం గత ప్రభుత్వాన్ని పొగుడుతూ ఉందని... కానీ బయట మాత్రం తిడుతున్నారని శ్రీహరి అన్నారు. గత ప్రభుత్వ పాలన సరిగ్గా లేకపోతే తెలంగాణ తలసరి ఆదాయం ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో అభివృద్ధే జరగకపోతే ఓటాన్ అకౌంట్ బడ్జెటే రూ.2.75 లక్షలు ఎలా పెడతారన్నారు. బడ్జెట్ సమావేశాలను ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవడం లేదని మండిపడిన కడియం...బడ్జెట్పై చర్చ జరుగుతుంటే ఆర్థిక మంత్రి గానీ, సీఎం రేవంత్ రెడ్డి కానీ సభలో లేరన్నారు.

**అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్**

తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. తొలి సమావేశంలోనే అధికార, విపక్షాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. బీఆర్ఎస్ సభ నుంచి వాకౌట్ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అధికార పార్టీ నేతల తీరును నిరసిస్తూ గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వచ్చేశారు. నిన్న కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్, సీపీఐ, ఏఐఎం ఎమ్మెల్యేలు సందర్శించిన సంగతి తెలిసిందే. అసెంబ్లీకి రావాల్సిందిగా మాజీ సీఎం కేసీఆర్ను సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ఆహ్వానించారు. నిన్న మేడిగడ్డ నుంచి కూడా మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావాలంటూ వ్యాఖ్యలు చేశారు. అయితే కేసీఆర్ హాజరుకాలేదు. ఈ చర్చకు కోరం లేదని తొలుత బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. 18 మంది మండి సభ్యులు ఉన్నారని మంత్రి శ్రీధర్ బాబు సమాధానమిచ్చారు. 14మంది మాత్రమే ఉన్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ రూలింగ్ జారీ చేశారు. బడ్జెట్ చర్చలో బీఆర్ఎస్ తరఫున కడియం శ్రీహరి పాల్గొన్నారు. బడ్జెట్పై ఎవరు సమాధానం చెబుతారని కడియం ప్రశ్నించారు.కొన్ని కారణాల వల్ల ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సభకు హాజరుకాలేదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు బదులిచ్చారు. బడ్జెట్ చర్చపై ప్రభుత్వం సీరియస్ గా లేదని స్పష్టమవుతోందని కడియం శ్రీహరి అన్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీఎం రేవంత్ రెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శన, సీఎం వ్యాఖ్యలపై కేటీఆర్ విమర్శలు చేయగా, సీఎం రేవంత్ కౌంటర్ ఇచ్చారు. మంగళవారం నల్గొండ సభలో కేసీఆర్ భాష సరైనదేనా? అని సీఎం రేవంత్ ప్రశ్నించారు. మనం దాని గురించి చర్చిద్దామా? అంటూ సవాల్ విసిరారు. ఇదేనా తెలంగాణ సంప్రదాయం? అని నిలదీశాడు. గుంతలా పడిపోయిన బీఆర్ఎస్కు బుద్ధి రాలేదు. అని నిలదీశాడు. చర్చకు రావాలంటే పారిపోయారంటూ సీఎం రేవంత్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం తీరును నిరసిస్తూ వారు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. కాళేశ్వరం, గోదావరి జలాలపై మాట్లాడేందుకు బీఆర్ఎస్కు ఆసక్తి లేదు.. సభ నుంచి ఎప్పుడు వెళ్లిపోతామా? చూస్తున్నారని కాంగ్రెస్ సభ్యులు ఈ సందర్భంగా విమర్శించారు.




## వసంత పంచమి శుభాకాంక్షలు

**కార్పొరేటర్ బన్నాల**

**జయభేరి, ఫిబ్రవరి 14:**

చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీలో శిరిడి సాయిబాబా ఆలయంలోని సరస్వతీ మాత ఆలయంలో ప్రత్యేక పూజ, హోమం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్. కార్పొరేటర్ బనాల గీత మాట్లాడుతూ.. సకల విద్యా స్వరూపిణి పరాశక్తి జ్ఞానం ప్రధాయిని శ్రీ సరస్వతి దేవి అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని వారు అన్నారు, అదేవిధంగా షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ మరియు గణపతి సరస్వతి దేవి హోమ కార్యక్రమాన్ని కనుల పండగల జరిగిందని, అనంతరం అధ్యక్షులు మధుకర్ రెడ్డి గారు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఎంతో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శిరిడి సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు మధుకర్ రెడ్డి, వేణుగోపాల్, మాణిక్ ప్రభు,భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామ రావు, ప్రకాశం, పద్మ, సృవంతి, విజలష్మి, భవానీ , లలిత, స్వర్ణ లత మొదలగు వారు పాల్గొన్నారు.

## ఎంపిడివో గా బాధ్యతలు స్వీకరించిన మమతా బాయి



**జయభేరి, ఫిబ్రవరి 14:**

మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ ఎంపిడివో గా మమతా బాయి బాధ్యతలను స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ ఎంపిడివో గా పనిచేసిన వాణి రంగారెడ్డి జిల్లా కు బదిలీపై వెళ్లారు. కాగా నూతన ఎంపిడివో ను ఎంపిపి ఎల్లుబాయి బాబు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందచేసి శాలువతో సన్మానించారు.అందరి సహాయ సహకారాలతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడివో మమతా బాయి వెల్లడించారు. అదేవిధంగా అధికారులు, ప్రజలతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు,ఈ కార్యక్రమంలో ఎంపీఓ మంగతాయారు, కార్యదర్శులు వేణు గోపాల్, శ్రీనివాస్, మౌనిక,శ్రీనివాస్ రెడ్డి,దాసరి బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ గా ఆర్. వెంకట గోపాల్



**జయభేరి, ఫిబ్రవరి 14:**

మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపల్ చైర్మన్ గా ఆర్. వెంకటగోపాల్ బాధ్యతలు స్వీకరించారు. నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న అతను బదిలీపై విచ్చేశారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ కు కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చాలు అందచేసి శాలువాలతో సత్కరించారు.అందరి సహాయ సహకారాలతో మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రవణ్ కుమార్,టీ ఎన్ జి ఓ జనరల్ సెక్రటరీ ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**జయభేరి, ఫిబ్రవరి 14:**

కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నా, సంఘటన మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ పోలీసు స్టేషన్ పరిధిలో చేటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అరదోయ్ జిల్లా, బిలగ్రామ్ గ్రామానికి చెందిన సుమేష్(24)మూడు చింతపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో స్నేహితులతో కలిసి నివాసం ఉంటూ ఐస్ క్రీమ్ బండి పై జీవనం సాగిస్తున్నాడు. అయితే సుమేష్ భార్య ఉత్తర్ ప్రదేశ్ లోనే ఉంటుంది. కాగా వీరి ఇరువురి మధ్య గత కొన్ని రోజులుగా కలహాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో బుధవారం ఫోన్ మాట్లాడుకుంటూ మరోసారి గొడవపడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన సుమేష్ లక్ష్మాపూర్ లోని తిమ్మాపూర్ రోడ్డుపై వచ్చి తన ఫోన్ పగలగొట్టారు. అనంతరం అటవీ ప్రాంతంలోని చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.స్థానికులు 108 కి సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాల కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. స్నేహితులు, బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు శామిర్ పేట్ పోలీసులు వెల్లడించారు.

## బంజారా జాతులలో చైతన్యం తీసుకువచ్చి.. వారి జీవితాలల్లో జ్ఞాన జ్యోతి ని వెలిగించినది సేవాలాల్

**జయభేరి, ఫిబ్రవరి 14:**



సంత్ సేవాలాల్ మహారాజ్ లంబడీలా ఆరాధ్య దైవంగా కొలుస్తారు. కొండల పక్కన తండాల్లో జీవిస్తున్న లంబాడా గిరిజన జీవితాలను బాగా ప్రభావితం చేసిన వ్యక్తి. లంబాడీలు బంజారా జాతుల పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించిన సేవాలాల్ అహింసా సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు.సంస్కృతి సంప్రదాయాలకు కృషి చేశాడు. వారికి విద్యా వైద్యం అందించడంతో పాటు కొత్త జీవితం ప్రసాదించాడు.సంచార జీవనం సాగిస్తున్న లంబాడీలకు తండాల రూపంలో స్థిర నివాసం అలవాటు చేసింది సేవాలాల్ మహారాజే.లంబాడీలలో బంజారా జాతులలో చైతన్యం తీసుకువచ్చి. వారి జీవితాలల్లో జ్ఞాన జ్యోతి ని వెలిగించిన ఘనత సంత్ సేవాలాల్ మహరాజ్ దే.

బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూదేశమంత సంచరిస్తూబంజారాలకు హితబోధ చేసిన మహోన్నతమైన వ్యక్తి 'సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్'.యావత్ భారతదేశం అంతా సంచరిస్తూ ఉప్పు అమ్ముకుంటూ, ఆవులను మేపుకుంటూ దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ మహారాజ్ ఏకం చేశారు. స్థిరనివాసం ఆవశ్యకతను తెలిపి, బంజారా జాతిని మూఢనమ్మకాల నుండి హింసా, మద్యపానం మొదలగు వ్యసనాలకు బానిసకాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని బంజారాల గురువు 'సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్' హితోపదేశం చేశారు. ఈయన జయంతిని బంజారాలు ఒక పండుగలా జరుపుకుంటారు.

బంజారాలకు దశ దిశ చూపి, వారి ఆచార వ్యవహారాల గొప్పదనం, విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ జన్మించారని చరిత్రకారులు చెబుతారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. సేవాలాల్ 1739 ఫిబ్రవరి 15వ తేదీన అనంతపూర్ జిల్లా గుత్తి మండలంలోని రాంజీ నాయక్ తండాలో జన్మించారు. తండ్రి భీమనాయక్, తల్లి ధర్మిణిబాయి. పెరిగి పెద్దవాడైన సేవాలాల్ ఆవులను కాస్తూఅడవిలో దొరికే బంకమట్టితో రొట్టెలు చేసి తినేవారు. ఈ విచిత్ర ప్రవర్తన తలితండ్రులకు, తండాలోని ప్రజలకు ఆశ్చర్యం కలిగించేది. సేవాలాల్ హింస పాపమని, మత్తు, ధూమపానం శాపం అని, ఎప్పుడు సత్యమే పలకాలని తన తెల్లటి గుర్రం తోళారాంపై తిరుగుతూ ప్రబోధించేవారు. ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టాలిని, దాహంతో ఉన్నవాడికి మంచి నీళ్ళు తాగించాలని, దారి తప్పిపోయి ఆగమవుతున్న వారికి మంచి మార్గం చూపించాలని,సహాయం కోరిన వారికి అండగా ఉండాలని,ఏడుస్తూకూర్చుంటే ఉన్నతులు కాలేరని ఎన్నో జీవిత సత్యాలను తెలియచేశారు.మతమార్పిడుల పట్ల గిరిపుత్రులలో అవగాహన కల్పించడం కోసం దేశంలో ఎన్నో ప్రాంతాలలో ఉన్న బంజారాలలో వారు చైతన్యం తీసుకుని వచ్చారు.బంజారాల ఐక్యతకు కఈషి చేశారు.మద్యం సేవించడం,జంతుబలి,దొంగతనాలు, పేదవారిని బాధపెట్టడం వంటి ఎన్నో చెడుపనుల పట్ల వారికి అవగాహన కలిగించారు. అంతేకాదు జాత్ పంచాయితీ అనేపేరుతో హోలీ రోజున అందరూ కలిసేలా ఓ ఏర్పాటు చేశారు. సేవాలాల్ దీక్ష అనే పేరుతో 21 రోజుల పాటు దేవీదీక్షను ప్రోత్సహించారు. నేటికీ ఈ దీక్ష కొనసాగుతోంది.

అడవుల్లో నివసించే బంజారాలు అనాగరికులని చాలామంది అనుకుంటుంటారు కానీ బంజారాల్లో ఉండే హిందూనిష్ట, ప్రమాదాలను ఎదుర్కొనే సాహసం, సామాజిక చైతన్యం లాంటి ఫలితంగానే వారి సంస్కఈతి సంప్రదాయాలు, మతవిశ్వాసాలు ధ్వంసం కాలేదు. మిషనీరల కుట్రకు వాళ్లు లొంగలేదు. ఈశాన్య భారంతలో గ్రామీణ తెగలు క్రైస్తవీకరణ చెందినట్లుగా వారు మతం మారలేదు.దాంతో బ్రిటీషర్లు వారిని భారతీయ సమాజం నుంచి విడదీసే ప్రయత్నాలు అనేకం చేశారు. కానీ అలాంటి కీలకమైన సమయంలోనే సేవాలాల్ మహరాజ్ అవతరించి బంజారాలలో హిందూ చైతన్యాన్ని తీసుకువచ్చారు. రాజారామ్ మోహన్ రాయ్ కన్నా ముందు బంజారాలలో ఆధునిక పద్ధతుల్లో చైతన్యాన్ని తీసుకువచ్చిన ఘనత సంత్ సేవాలాల్ ది. బంజారాల ఆరాధ్యదైవం సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గిరిజన బిడ్డలందరికీ శుభాకాంక్షలు.



... ఆలేటి రమేశ్
9948798982

## ఫ్లవర్ దేకరేషన్ షాపును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



**జయభేరి, చందంపేట :**

చందంపేట మండలం పోలేపల్లి గెట్ వద్ద SS DJ సౌండ్, టెంట్ హౌజ్ ఫ్లవర్ డేకరేషన్ షాపును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్. చందంపేట మండలం పోలేపల్లి గెట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన SS DJ సౌండ్,టెంట్ హౌజ్ ఫ్లవర్ డేకరేషన్ షాపును బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత స్వయం శక్తితో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ ఏలేష్, తరి గోవర్ధన్, అందుగుల సైదులు, విజయ్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెకు దూరంగా ఉండండి

**విధులకు హాజరు కండి**

**లక్ష్య సాధనలో సహకరించండి**

**సంస్థ ఛైర్మన్ ,ఎండీ ఎన్.బలరామ్ విజ్ఞప్తి**



**జయభేరి. ఇల్లందు సింగరేణి :**

కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఫిబ్రవరి 16వ తేదీన దేశ వ్యాప్తముగా ఒకరోజు సార్వత్రిక సమ్మెకు పిలుపునిస్తూ, ఆ సమ్మెలో లో సింగరేణి కార్మికులుకూడా పాల్గొనాలని పిలుపునిచ్చాయని, కానీ ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావు అని, సింగరేణి యజమాన్యం తీర్చగలిగినవి కూడా కావు అని, మన సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని అటువంటప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా అని ఒక సారి ఆలోచించండి అని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. బలరామ్ పత్రికా ప్రకటనలో కార్మికులను విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపు లలో కొంత వెనకబడి ఉన్నామని, ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తికూడా ఎంతో తోడ్పాటునందిస్తుందని అదే విధముగా నిరంతరాయముగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాదిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఒక్కరోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.85 కోట్లు ఉంటుంది అని అలాగే కార్మికులు సుమారు రూ.18 కోట్ల వేతనాలు కోల్పోతారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 202223 లో 67.14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 66.69 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిపి రూ.2,222.46 కోట్ల రూపాయల లాభాలను ఆర్జించామని మరియు ఆ లాభాల నుండి లాభాల బోనస్, పిఎల్ఆర్ బోనస్ లు ఉద్యోగులకు చెల్లించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలుచేయడం జరుగుతున్నదని తెలియజేశారు.అదే విధముగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మనం 59.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాం అని, మిగిలిన 47 రోజులలో లక్ష్య సాధనకై ప్రతిరోజు శ్రమించాల్సి ఉంది కావున ఫిబ్రవరి 16వ తేదీన తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరయి 202324 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషి చేయాలని ఈ సందర్భముగా విజ్ఞప్తి చేశారు.

## మేడ్చల్ వాసవి క్లబ్ అధ్యక్షుడిగా తాళ్లపల్లి రమేష్ గుప్త

**జయభేరి, మేడ్చల్:**



సమాజానికి సేవ చేయడమే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ యొక్క ముఖ్య ఉద్దేశమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ బానురి నర్సింహులు అన్నారు.మంగళవారం దీప ప్రజ్వలన అనంతరం మేడ్చల్ వాసవి క్లబ్ అధ్యక్షుడిగా వి.ఎన్ తాళ్ళపల్లి రమేష్ గుప్తచే డిస్ట్రిక్ట్ గవర్నర్ నర్సింహులు ప్రమాణ స్వీకారం చేయించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వంకమామిడి రాజేందర్ మాట్లాడుతూ వాసవి క్లబ్లో సభ్యులు వైశ్యులు ఉంటారు కానీ వాసవి క్లబ్ ద్వారా అన్ని కులాల అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందించడమే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ముఖ్య ఉద్దేశమని ఈ వేదిక ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గుప్తా మాట్లాడుతూ తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ వాసవి క్లబ్ సూచించిన విధి,విధానాలను పాటిస్తూ వాసవి క్లబ్ తరఫున సేవా చేపడతానని చెప్పారు. కార్యదర్శులుగా గోలి లక్ష్మణ్, తాళ్ళపల్లి నాగేష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారిని శాలువాలతో సత్కరించి క్లబ్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఫౌండర్ తాళ్లపల్లి చంద్రశేఖర్,తాళ్ళపల్లి శ్రీనివాస్, కృష్ణమూర్తి,మందుముల రవికుమార్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మైఖేల్ జాక్సన్ బయోపిక్ ఫస్ట్ లుక్

పాప్ కింగ్ మైఖేల్ జాక్సన్ జీవిత విశేషాలతో ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ బయోపిక్‌లో జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ పోషిస్తున్నారు. ఆంటోయిన్ ఫుక్వా దర్శకత్వం వహిస్తుండగా.. 'గ్లాడియేటర్', 'ది ఏవియేటర్' చిత్రాలను రాసిన జాన్ లోగన్ స్క్రిప్ట్ రాశారు. మైఖేల్ జాక్సన్ ఎస్టేట్‌కు సహ నిర్వాహకులుగా ఉన్న జాన్ బ్రాంకా, జాన్ మెక్‌క్లెయిన్‌లతో కలిసి గ్రాహం కింగ్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. 2025, ఏప్రిల్ 18న విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించి ఫస్ట్‌లుక్‌ను లయన్స్ గేట్ ఫిల్మ్స్ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో బుధవారం షేర్ చేసింది. ఈ ఫొటోలో జాఫర్ జాక్సన్ అచ్చం తన మేనమామ 199293ల్లో కలిగి ఉన్న రూపంలో ఆకట్టుకున్నారు. మైఖేల్ సంతకం ముద్రించి ఉన్న తెల్లటి చొక్కాను ధరించి మైక్ చేతపట్టుకొని కనిపించాడు. మైఖేల్ కెరీర్‌లో సింహభాగం ఫొటోలను తీసిన కెవిన్ మజూర్ ఈ ఫస్ట్‌లుక్‌ను క్లిక్‌మనిపించారు. మైఖేల్ జాక్సన్ జీవితాన్ని నిజాయితీగా చిత్రీకరించడమే తమ లక్ష్యమని చిత్ర నిర్మాత గ్రాహం కింగ్ పేర్కొన్నారు.



# థియేటర్స్ తగలబడేలా ఉన్నాయిగా..!

ది మోస్ట్ అవైటెడ్ టిల్లు స్క్వేర్ ట్రైలర్ విడుదలైంది. ఈ సినిమా ఎలా ఉంటుంది.. సిద్ధూ జొన్నలగడ్డ మళ్లీ హిట్ అందుకుంటాడా లేదా.. ఇలాంటి వాటి కంటే కూడా అనుపమ పరమేశ్వరన్ కోసమే ఈ సినిమా చూడాలని చాలామంది వెయిట్ చేస్తున్నారు. దానికి కారణం కూడా లేకపోలేదు. అమ్మడు ఈ సినిమా కోసం ఫుల్‌గా గ్లామర్ షో చేసింది. ఇన్నేళ్లు అందం ఉంది.. అభినయం ఉంది.. అద్భుతమైన టాలెంట్ కూడా ఉంది.. కానీ ఈమెకు అవకాశాలు మాత్రం రావట్లేదు. ఆమె కంటే తర్వాత వచ్చి ఏ మాత్రం టాలెంట్ లేకుండా కేవలం అందాల ఆరబోతతో స్టార్ హీరోయిన్లు అయిన వాళ్లు చాలామంది ఉన్నారు. కెరీర్ మొదట్లో వరుస విజయాలతో దూసుకుపోయిన అనుపమ.. ఆ తర్వాత అదే జోరు కంటిన్యూ చేయడంలో దారుణంగా విఫలమైంది. పైగా రంగస్థలం లాంటి కొన్ని సినిమాలు చేజేతులా వదిలేసుకోవడంతో ఈ అమ్మడు కెరీర్ అప్పుడే గాడి తప్పింది. అప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు డజన్ సినిమాలు చేసింది కానీ.. ఒక్కటంటే ఒక్క హిట్ కూడా రాలేదు. మధ్యలో కొన్ని సినిమాలు అయితే ఎప్పుడు వచ్చి వెళ్లిపోయాయో కూడా తెలియదు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ రేసులో ఉన్న అనుపమ పరమేశ్వరన్.. ఇప్పుడు కనీసం మీడియం రేంజ్ హీరోయిన్ కూడా కాదు. గ్లామర్ షో చేస్తున్నా.. ఈమెకు చెప్పుకోదగ్గ అవకాశాలు అయితే రావడం లేదు. దాంతో మరింత గ్లామర్ డోస్ పెంచాలని ఫిక్స్ అయిపోయింది అనుపమ. దానికి డీజే టిల్లు సీక్వెల్ నిదర్శనంగా నిలవనుంది. సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా వస్తున్న ఈ సినిమాను మల్లిక్ రామ్ తెరకెక్కిస్తున్నాడు. ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే చివరి దశకు వచ్చేసింది. మార్చి 29న సినిమా విడుదల కానుంది. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో లాంగ్ లిప్ లాక్ ఇచ్చింది అనుపమ. ఈ ఒక్క సీన్ తో ఓపెనింగ్స్ బ్రహ్మాండంగా వస్తాయని అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ సీన్‌లో కనిపిస్తున్న తీరును బట్టి అనుపమ సినిమాలో ఏ రేంజ్‌లో రెచ్చిపోయిందో అర్థం చేసుకోవచ్చు. కచ్చితంగా ఈ సినిమా తర్వాత అనుపమ మళ్లీ టాలీవుడ్‌లో బిజీ అవుతుందని నమ్ముతున్నారు ఆమె అభిమానులు. మరోవైపు ఈ కేరళ కుట్టి కూడా అవకాశాల కోసం హాట్ షోతో పాటు ఇంటిమేట్ సీన్స్ చేయడానికి కూడా రెడీ అన్నట్టు సిగ్నల్స్ ఇచ్చేస్తుంది. రెండు సంవత్సరాల కింద దిల్ రాజు వారసుడు ఆశిష్‌రెడ్డి హీరోగా నటించిన రౌడీ బాయ్స్ సినిమాలోనే లిప్ లాక్ సీన్స్ తో పాటు హాట్ హాట్ సన్నివేశాలు కూడా చేసింది అనుపమ. ఇప్పుడు టిల్లు గాడి కోసం మరింత రెచ్చిపోయింది. మరి ఈ తెగింపు అనుపమ కెరీర్‌కు ఎంత వరకు ఉపయోగపడుతుందో చూడాలి.



# అనూహ్య మలుపులతో భామా కలాపం2

ఆహా స్టూడియోస్‌తో కలిసి బాపినీడు, సుధీర్ ఈదర డ్రీమ్ ఫార్మర్స్ సంస్థ నిర్మించిన చిత్రం 'భామా కలాపం2'. అగ్ర కథానాయిక ప్రియమణి ప్రధాన పాత్రలో నటించారు. సీరత్ కపూర్, శరణ్య, రఘు ముఖర్జీ, బ్రహ్మాజీ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. అభిమన్యు తడిమేటి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 16 నుంచి ప్రముఖ ఓటీటీ సంస్థ ఆహాలో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ బుధవారం మీడియాతో ముచ్చటించింది. హీరోయిన్ ప్రియమణి మాట్లాడుతూ.. "భామా కలాపం2'లో అన్నీ డబుల్ ఉంటాయి. ఎక్కువ థ్రిల్స్, ట్విస్ట్‌లతో ఈ సినిమా కథ ఆసక్తికరంగా ఉంటుంది. మహిళ తలుచుకుంటే ఏదైనా సాధించగలదని ఈ చిత్రం ద్వారా తెలియజెప్పాం' అని చెప్పారు. 'నేను కాలేజీలో చదువుకుంటున్నప్పటి నుంచీ ప్రియమణి గారికి అభిమానిని. ఆమెతో వరుసగా రెండు సినిమాలు చేయడం ఆనందంగా ఉంది' అని దర్శకుడు అన్నారు.

# అట్లీ దర్శకత్వంలో.. అల్లు

'పుష్ప' చిత్రంతో పాన్ ఇండియా స్టార్‌గా అవతరించారు అగ్ర హీరో అల్లు అర్జున్. ఇక 'జవాన్' చిత్రంతో దేశవ్యాప్తంగా తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నాడు తమిళ దర్శకుడు అట్లీ. మరి వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా అంటే అభిమానులకు ఇక పండగే. తాజా సమాచారం ప్రకారం ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌కు రంగం సిద్ధమవుతున్నట్లుగా తెలిసింది. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఆగస్ట్ 15న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా అనంతరం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ సినిమా పట్టాలెక్కుతుందని అంటున్నారు. ఇప్పటికే ఈ విషయమై ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని సమాచారం. అగ్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ ఈ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని తెరకెక్కించబోతున్నదని అంటున్నారు. అయితే ఈ వార్తల్లో నిజమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.






Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com